## ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన మహిళలు

5




# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం । 10 ఆగస్టు । 2025 । పేజీలు 5


## పోస్ట్ ద్వారా రాహుల్ గాంధీకి రాఖీలు

3



# బంగారపు ఆభరణాలు స్వాధీనం

ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 9, (ప్రజాజ్యోతి) కామారెడ్డి జాతీయ రహదారులపై దోపిడీలు, గ్రామాల్లో ఇళ్ల దొంగతనాలకు పాల్పడిన పార్థి గ్యాంగ్‌లో ప్రధాన నిందితుడుభాస్కర్ బాపూరావు చవాన్ (ఎ 2 ) ను గాంధారి పోలీసులు ఈ నెల7న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణలోహాఅతను దొంగ సొత్తును మహారాష్ట్రకు చెందిన బీరదర్ అభిషేక్, ఇర్ఫాన్ నూర్ ఖాన్‌లకు అమ్మినట్లు బయటపడింది. దొంగ సొత్తు అని తెలిసి కూడా కొనుగోలు చేసిన ఈ ఇద్దరిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 8 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఈ ఇద్దరినీ రిమాండ్‌కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూహాదొంగ సొత్తును ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయరాదనీ, ఎవరికైనా ఇలాంటి సొత్తు అందినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ,లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈ కేసు ఛేదనలో భాగమైన సదాశివ నగర్‌హాసిఐ బి. సంతోష్ కుమార్, సిసిఎస్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ బి. ఆంజనేయులు, సిసిఎస్ ఎస్ఐ ఉస్మాన్, సిసిఎస్ సిబ్బంది, స్థానిక పోలీసులనుహాప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు.

## మండపాల వద్ద తగిన

# జాగ్రత్తలు తప్పనిసరి

### రోడ్లపై గణేష్ మండపాలు ఏర్పాటు చేయరాదు

### నిజామాబాద్ సిపి సాయి చైతన్య



సిరికొండ ఆగస్టు 9( ప్రజాజ్యోతి) నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ యందు శనివారం వినాయక చవితి ఉత్సవాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి , నేరాల మీద వాటి నియంత్రణ కోసం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పీ.ఎస్ పోలీసులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గణేష్ మండప నిర్వాహకులకు కొన్ని ముఖ్య సూచనలు ఇవ్వడం జరిగింది. విగ్రహాలను, వివాదాస్పద ప్రదేశాలలో మరియు ప్రజలు తిరిగే రోడ్ల పైన గణేష్ మండపాలు ఏర్పాటు చేయరాదు మరియు ట్రాఫిక్ ఎటువంటి అడ్డంకులు కలిగించరాదు. పశువులను గణేష్ మండపముల దగ్గరికి రానివ్వకూడదు. వీధి కుక్కలు వగైరా మండపంలోని దీపాలను కిందపడవేయకుండా తగు జాగ్రత్తలు తీసుకొనవలెను. భక్తుల వాహనాలను పార్కింగ్ కొరకు తగినంత దూరంలో నిర్దేశించిన ప్రదేశంలోనే ఉంచవలెను.మండపాల వద్ద వాలంటీర్లకు తప్పనిసరిగా ఫోటో ఐడి కార్డు ఉండే విధంగా చూడాలిమండపాల వద్ద టపాకాయలను మరియు ఇతర మందు గుండు సామాగ్రిని ఉంచరాదు. మండపాల వద్ద సీ.సీ కెమెరాలు తప్పనిసరిగా ఉంచవలెను. స్థానిక అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ (ఏ.సి.పి) గారి అనుమతి లేనిదే మండపాల వద్ద లౌడ్ స్పీకర్లు వినియోగించరాదు. మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్ ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ వారిని సంప్రదించి కరెంట్ కనెక్షన్ తీసుకొనవలెను, లౌడ్ స్పీకర్ల ను విద్యాలయాలకు, ఆసుపత్రులకు, ప్రభుత్వ/ ప్రైవేటు కార్యాలయాలకు, ప్రార్థన మందిరాలకు ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా చూసుకోవాలి.

పోలీస్ సిబ్బందికి కొన్ని ముఖ్య సూచనలు

సున్నితమైన సమస్యత్మకమైన మరియు అత్యంత సమస్యత్మకమైన ప్రాంతాలలో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయవలెను. అనుమానాస్పద వ్యక్తుల పైన గట్టి నిఘ ఉంచవలెను.వర్షాకాలం కావున పోలీస్ సిబ్బంది అందరూ రెయిన్కోట్ దగ్గర ఉంచుకోవాలి.రాత్రి 10 గంటల తర్వాత లౌడ్ స్పీకర్లు ఉపయోగించకుండా చూడాలి, మండపాల వద్ద బాణసంచా పేల్చకుండా చూసుకోవాలి. ఇట్టి సమావేశంలో అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) జి.బస్వారెడ్డి, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, ఏ.సీ.పీలు., రాజా వెంకట్ రెడ్డి, పి.శ్రీనివాసులు, వై.వెంకటేశ్వర్ రెడ్డి, మరియు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ పి శ్రీశైలం, సిసిఆర్ బి ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్.సతీష్ కుమార్, మరియు సీ.ఐలు, ఎస్సైలు, ఐ.టి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణం.. కమనీయం

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 9.

బాన్సువాడ నియోజకవర్గం బీర్కుర్ మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో, బాన్సువాడ పట్టణ కేంద్రంలోని కోటగల్లి లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసంలో వచ్చిన శ్రవణా నక్షత్రం సందర్భంగా అంగరంగ వైభవంగా జరిగిన వెంకటేశ్వర స్వామి కళ్యాణమహెూత్సవంలో పాల్గొన్న శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ,ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు ,పోచారం శంభురెడ్డి అనంతరం బాన్సువాడ పట్టణంలోని మార్కండేయ స్వామి ఆలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి ఏట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే జంజీరాల పౌర్ణమి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ,కాసుల బాలరాజు తదుపరి తాడ్కోల్ రైస్మిల్ వద్ద బాన్సువాడ సంగమేశ్వర కాలనీ మంజునాథ గణేష్ మండలి ( టీం గరుడ ) ఆధ్వర్యంలో 18 అడుగుల భారీ గణేష్ విగ్రహం ఆగమన కార్యక్రమానికి హాజరైన పోచారం శ్రీనివాసరెడ్డి ,కాసుల బాలరాజు ఆలయ కమిటీ సభ్యులు, బాన్సువాడ పట్టణ, బిర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు,భక్తులు పాల్గొన్నారు.





# యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 09. బాన్సువాడ పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు నివాసము నందు యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ యువజన కాంగ్రెస్ బాన్సువాడ నియోజకవర్గ అధ్యక్షులు సయ్యద్ మన్సూర్ అధ్యక్షతన ఈరోజు యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ నిర్వహించారు మాట్లాడుతూ ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర పిసిసి మహేష్ కుమార్ గౌడ్ యువజన కాంగ్రెస్ లో అనేక పదవులు చేపట్టారన్నారు అంతే కాకుండా గత యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేసినటువంటి శివసేన రెడ్డి , ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వెంకట్ బల్మూరి ,అనిల్ కుమార్ యాదవ్ ఉన్నత పదవీలలో ఉన్నారని పేర్కొన్నారు కార్యక్రమానికి ముఖ్య నేత యువ నాయకులు బాన్సువాడ మున్సిపాల్ మాజీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కాసుల రోహిత్ , జిల్లా ఉప అధ్యక్షులు అలిబిన్ అబ్దుల్లా , కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ ఖాలేక్ , అధికార ప్రతినిధి గుడాల నగేష్ , బాన్సువాడ పట్టణ మైనారిటీ అధ్యక్షులు అఫ్రోజ్ , పాక్స్ డైరెక్టర్ రేంజర్ల సాయిలు , మైనారిటీ నాయకులు అజీమ్ , కోటగిరి వెంకటేశ్వరరావు కొట్టం మనోహర్, కోటగిరి ఏఎంసీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు, పోతంగల్ శంకర్, కొట్టంల గంగాధర్ ,మాజీ వార్డ్ సభ్యులు గంగాధర్ , ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు భాను పటేల్ , అర్జున్ , యువ నాయకులు గౌస్ , ఇలియాస్ , రఫత్ , అతిక్ , రాములు తదితర నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## షార్ట్ సర్క్యూట్ తో వస్త్ర దుకాణం దగ్ధం

మాక్లూర్ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి ) మండలంలోని ఓ వస్త్ర దుకాణం శనివారం షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైంది. వివరాలకు వెళ్తే..ముల్లంగి గ్రామానికి చెందిన ప్రశాంతి వస్త్ర దుకాణం నిర్వహిస్తున్నారు. శనివారం మధ్యాహ్న సమయంలో దుకాణాన్ని మూసి భోజనానికి ఇంటికెళ్లారు. మధ్యాహ్నం దుకాణంలో నుంచి వాసన, పొగ వస్తుండడంతో చుట్టుపక్కవారు ప్రశాంతికి ఫోన్ చేశారు. ఆమె అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు వచ్చి మంటలను అదుపుచేశారు. అప్పటికే దుకాణంలోని రూ 10-12 లక్షల విలువ చేసే వస్త్రాలు కాలి బూడిదయ్యాయి. బాధితులు మాట్లాడుతూ..మాకు ఎలాంటి ఉపాధి లేక ఈ వస్త్ర దుకాణం నిర్వహిస్తున్నాము.ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఆమె కోరారు.

## రైతు బీమా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**వ్యవసాయ శాఖాధికారి సిద్ధి రామేశ్వర్**




రెంజల్, ఆగస్ట్ 09(ప్రజాజ్యోతి): కొత్తగా పట్టా పాసు పుస్తకాలు పొందిన వారు రైతు బీమా కొరకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధిరామేశ్వర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలకేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 జూన్ 6వ తేదీలోపు కొత్తగా పట్టా పాసు పుస్తకాలు పొంది ఉన్న రైతులు వారికి సంబంధించిన క్లస్టర్ లలో రైతు బీమా కొరకు ఈ నెల 12 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.అందుకొరకు రైతు పట్టాదారు పాసు పుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, అప్లికేషన్ ఫామ్ ను జతపరిచి ఇవ్వాలని సూచించారు.ప్రస్తుతం రైతు భీమా కొరకు పట్టాదారు తో పాటు నామినిగా ఉన్నవారు చనిపోయినట్లయితే మార్పులు చేర్పులు చేయవలసి ఉంటుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



ఎడపల్లి ఆగస్ట్ 09(ప్రజాజ్యోతి) ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలను ఆడపడుచులు సమీప బంధువులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చెల్లెల్లు,అక్కలు తమ్ముళ్లకు,అన్నలకు రాఖీలు కడుతూ వారిని నిండు నూరేళ్లుగా ఉండాలంటూ ప్రతి పనిలో విజయం సాధించాలని ఆశీర్వదించారు. తమ్ముళ్లు అన్నలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ ఆడపడుచులు వారిని దీవించారు. అనంతరం తమ్ముళ్లు, అన్నలు తోబుట్టువులైన అక్క,చెల్లెళ్లకు కానుకలను అందచేసి స్వీట్లు పంపిణీ చేసుకొని ఒకరిని ఒకరురాఖీ పౌర్ణమి శు భాకాంక్షలు తెలుపుకున్నారు.రాఖీ పౌర్ణమి వేడుకలను, కుటుంబ సమేతంగా బంధుమిత్రుల సమక్షంలో ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.





## రాఖీ పండుగ సందడిగా

రాజంపేట, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రం మరియు పరిసర గ్రామాల్లో శనివారం రాఖీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాఖీ కట్టడానికి వచ్చిన అక్కా%-%చెల్లెల్లతో మాట్లాడుతూ, గత యుగంలో విష్ణు అవతారమైన శ్రీకృష్ణుడు ప్రేమానురాగాలను పరీక్షించడానికి తన వేలిని కోసుకున్నప్పుడు, భార్యలు తటపటాయించగా, పక్కనే ఉన్న చెల్లెలు తన చీర కొంగును చింపి రక్తాన్ని ఆపిందని, ఆ సంఘటనతోనే రాఖీ పండుగ ఆవిర్భవించిందని చరిత్ర చెబుతుందని తెలిపారు. అన్నా%-%చెల్లెలు అనుబంధం ఎల్లప్పుడూ మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం చెల్లెలు రాఖీ కట్టి, జన్మజన్మలకు ఈ బంధం కొనసాగాలని తిలకం పెట్టి, మిఠాయి అందించారు.

## నేడు తీజ్ ఉత్సవలు విజయవంతం చేయాలి

ఎల్లారెడ్డి ఆగస్టు 9 (ప్రజా జ్యోతి) నేడు ఎల్లారెడ్డి మండలంలో ఆలిండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగే తీజ్ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాల ఆలిండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు ఖోలా రాములు నాయక్, రమేష్ నాయక్ శనివారం విలేకరులతో తెలిపారు. ఈ తీజ్ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జిల్లా అధ్యక్షులు రాథోడ్ సురేందర్ నాయక్ తదితరులు హాజరు కానున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట్ మండలాల బంజారా నాయకులు, పెళ్లికాని ఆడపడుచులు, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున హాజరై తీజ్ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 12 గంటల నుంచి ప్రారంభం అవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## సంతోషిమాత జన్మదిన వేడుకలు

బాన్స్ వాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 09. బాన్సవాడ పట్టణంలోని అయ్యప్ప ఆలయ ప్రాంగాణంలో గల శ్రీ సంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకలు రాఖీ పూర్ణిమ సందర్బంగా శనివారం అత్యంత వైభవం గా నిర్వహించారు. ప్రముఖ వ్యాపారవేత్త సంతోషిమాత బుక్ స్టోర్ ఓనర్ కోటి దత్తాత్రి సరోజ దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప ఆలయ అర్చకులు శ్యామ్ రావ్ కులకర్ణి, సావేళ పురుషోత్తం శర్మ, జపాల పాండురంగ శర్మ ల అర్చకత్వంలో అమ్మవారి కి ఉదయం నుండే సామూహిక పంచామృతభిషేకం, డోలారోహనం, పుష్పాభిషేకం, లలిత సహస్ర నామ పారాయణం,తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం మధ్యాన్నం అన్నదాత కోటి సంతోష్, కోటి దత్తాత్రి సరోజ ల ఆధ్వర్యంలో మహా అన్నప్రాసదా వితరణ గావించారు. రాఖీ పౌర్ణమి సందర్బంగా ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కార్యవర్గ సభ్యులు, ఆలయ గురుస్వాములు, సంతోషిమాత సేవ సమితి సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నాచెల్లెలు అనుబంధం శాశ్వతంగా ఉండాలి

సదాశివనగర్ ఆగస్టు 9 (ప్రజాజ్యోతి) సమాజంలో ఆత్మీయత అనుబంధం శాశ్వతంగా ఉండాలని సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు అన్నారు. మండలంలోని భూంపల్లి గ్రామంలో శనివారం రాఖీ పండుగ సందర్భంగా రాఖీ కట్టడానికి వచ్చిన అక్క చెల్లెలుతో పాటు గ్రామస్తులతో పై విధంగా మాట్లాడారు. గత యుగంలో విష్ణు అవతారమైన శ్రీకృష్ణుడు ప్రేమ అనురాగాలు పరీక్షించడానికి తన వేలిని కోసుకొని రక్తం కారడంతో భార్యలు ఏం చేయాలో అర్థం కాక అటు ఇటు తిరుగుతుండగా పక్కనే ఉన్న చెల్లెలి కొంగును చింపి రక్తాన్ని ఆపడంతో ఆనాడు కృష్ణుడు రాఖీ పండగను తెచ్చారని చరిత్ర చెబుతుంది అన్నారు. ఎల్లప్పుడు అన్నా చెల్లెలు అనుబంధం మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు ఇద్దరు అక్కలు హన్మంతోల్లా రాజమణి, దంతపల్లి లలిత ఒక చెల్లె సావన్ నీలిమరాఖీ కట్టారు. జన్మజన్మలకు అన్నా చెల్లెలు అనుబంధం కొనసాగాలని ఆయనకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన సోదరుడు చంద్రరావు, నారాయణరావు, విఠల్రావు, తదితరులు పాల్గొన్నారు





## గంప గోవర్ధన్ కు రాఖీ శుభాకాంక్షలు తెలిపిన సోదరీమణులు

కామారెడ్డి ప్రతినిధి జూలై 9. (ప్రజాజ్యోతి) కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కి ఆయన అక్కలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హైదరాబాద్ లోని ఆయన నివాస గృహంలో అక్కలు బాల లక్ష్మి. సుగుణ.ప్రమీల.విమల.శోభ . బార్య ప్రమీల లు రాఖీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని దీవించారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



సదాశివనగర్ ఆగస్టు 9 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలంలోని గ్రామాల్లో శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పండగ సందర్భంగా సోదరీ సోదరీమణులు ప్రేమ, ఆప్యాయతలకు చిహ్నంగా సోదరులకు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించారు. ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపారు. మహిళల సందడితో ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రజలంతా ఆనంద ఆనందోత్సవాల మధ్య వైభవంగా జరుపుకున్నారు

## చీరల పంపిణీ




ఎల్లారెడ్డి ఆగస్టు 9 (ప్రజా జ్యోతి) రాఖీ పండగను పురస్కరించుకొని మండలంలోని సబ్దల్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జిలకర సత్యనారాయణ సోదర సోదరీమణుల మదనన్న రాఖీ కనుక పేరుతో 150 చీరలను గ్రామంలోని అక్క%-%చెల్లెమ్మలకు అందజేశారు. సంస్కృతి సాంప్రదాయాల్లో రాఖీ పండుగ గొప్ప ఆచరమని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా, మాజీ జెడ్పిటిసి సామెల్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా సద్వినియోగం చేసుకోవాలి

**మండల వ్యవసాయ శాఖ అధికారి భాను శ్రీ**



రామారెడ్డి ఆగస్టు 09 (ప్రజా జ్యోతి) తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ చేపడుతున్న రైతు బీమా సద్వినియోగం చేసుకోవాలని రామారెడ్డి మండల ఏవో భాను శ్రీ, తెలిపారు. కొత్త పట్టాదారు రైతులు జూన్ 5 వరకు, గతంలో రైతు బీమా సద్వినియోగం చేసుకోలేని రైతులు ఈ యొక్క పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. అర్హులైన రైతులు పట్టాదార్ దరఖాస్తు ఫారం, రైతు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డ్ తో ముఖ్యంగా ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు ఉన్న రైతులు బీమా చేసుకోవడానికి అర్హులు, ఇక దరఖాస్తు చివరి తేదీ ఈ నెల 13 వరకు మాత్రమే దరఖాస్తు ఫారాలు స్వీకరించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు భాను శ్రీ, ఏఈఓ రాకేష్ తెలిపారు.

# రాహుల్ గాంధీకి పోస్ట్ ద్వారా రాఖీలు పంపిన బంజారా సోదరీమణులు





ఎల్లారెడ్డి ఆగస్టు 9 (ప్రజా జ్యోతి) రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎల్లారెడ్డి మండల బంజారా సోదరిమణులు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ శనివారం ఎల్లారెడ్డి తపాలా కార్యాలయంలో పోస్ట్ ద్వారా ఎల్లారెడ్డి మండల బంజారా సోదరిమణులు, ఎల్లారెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు రాఖీలు పంపించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్పీడ్ పోస్టులో రాఖీలు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల బంజారా సోదరీమణులు, యూత్ కాంగ్రెస్ ఎల్లారెడ్డి నియోజవర్గ అధ్యక్షులు సర్దార్ నాయక్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్ ,వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అఖిల్ రావు ,రామకృష్ణ గౌడ్, శ్రీరామ్ గౌడ్, గణేష్, నాయకులు నాగం శ్రీనివాస్, గణేష్ నాయక్, రంజి తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు పరామర్శ

రామారెడ్డి ఆగస్టు 09 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని సీనియర్ రేషన్ డీలర్ పడిగల దత్తు గుండెపోటుతో అకాల మరణం చెందడం వలన వారి కుటుంబాన్ని, పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది. అదేవిధంగా గోకుల్ తాండ బిఆర్ఎస్ అధ్యక్షుడు బాలు నాయక్ గుండెపోటుతో మరణించడం వలన వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన రామారెడ్డి మండల మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, మోషన్ పూర్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, రంగంపేట బి ఆర్ ఎస్ అధ్యక్షుడు గౌస్, గోగుల్ తండా మాజీ అధ్యక్షుడు హరిచంద్, తదితరులు పరామర్శించడం జరిగింది.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

ఎల్లారెడ్డి ఆగస్టు -9 (ప్రజా జ్యోతి) యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సర్దార్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ ఆవిర్భావ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్దార్ నాయక్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నాయకులు కష్టపడి పని చేయాలని,యూత్ కాంగ్రెస్ యొక్క ప్రాముఖ్యత గురించి చెప్పారు.అలాగే యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేయడంలో అందరం కలసి ముందుకు సాగాలని, కష్ట పడిన ప్రతి యూత్ కార్యకర్తకు ప్రాధాన్యత ఉంటుందని, భవిష్యత్ లో యూత్ కాంగ్రెస్ నాయకులకు అనేక అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు 65వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ యువజన కాంగ్రెస్ పార్టీకి గుండెకాయ లాంటిదని కొనియాడారు. లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ దృష్టి, నిత్యం యువజన కాంగ్రెస్ పై ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాందాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అఖిల్ రావు, బిసా గణేష్, రామకృష్ణ గౌడ్, శ్రీరామ్ గౌడ్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, విద్యాసాగర్, యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గణేష్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## జంధ్యాల పౌర్ణమి వేడుకలు

రామారెడ్డి ఆగస్టు 09 (ప్రజా జ్యోతి) రామారెడ్డి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జంధ్యాల పూర్ణిమ నిర్వహణ,పదవ తరగతి ఉత్తమ ప్రతిభ చూపినా విద్యార్థులకు వెండి పతకాలు బహుకరణ చేశారు. పద్మశాలి సంఘం అధ్యక్షుడు దోమల శ్రీధర్ మార్కండేయ మహర్షికి కి పువ్వుల హారాం వేసి , భవనం పైన ఓం జెండా ఎగరవేసి ఈ కార్యక్రమము ప్రారంభించారు. అనంతరం గుండా హరి ఘనంగా వేదమాత్రలతో యజ్ఞం నిర్వహించారు. యజ్ఞం లో దోమల శ్రీధర్, ఎల్లగోండ శాంతోష్,బతిని శ్రీనివాస్,లు పాల్గొన్నారు. అనంతరం పద్మశాలి కుల బంధువులకు అందరికి జంధ్యాలు వేయించాడం జరిగింది. అనంతరం యువజన సంఘం ఆధ్వర్యంలో నీకు నేను రక్ష నాకు నివు రక్ష అనే స్తోత్రం పాటిస్తూ అందరూ ఒక్కరికి ఒక్కరు రాఖీలు కట్టుకున్నారు.అనంతరం శిక్షణ సమితి ఆధ్వర్యంలో 2024 - 25 సంవత్సరం కు పదవ తరగతి లో మొదటి ర్యాంక్ సాధించిన శ్రీ దోమల లక్ష్మి నరసింహ కు 525/600, ఎల్లగొండ సంతు, అనే రెండవ ర్యాంకు సాధించిన మదాసు విక్రమ సేన కు 496/600 మదసు శ్రీనివాస్ వెండి పతకాలు అందించారు , ఈ కార్యక్రమంలో సంగ సెక్రెటరీ సుప్పని రవి,కోశాధికారి భూపతి శ్రీనివాస్ సంగ సభ్యులు బతిని గంగరాజం, గణేష్ , అల్లం మధు,బిట్ల శ్రీను, సిద్ధములు, పోస్ట్ రాజు, తన్నీరు నరేందర్, మదసు రాజలింగం, సిరిపురం రాజేందర్,శ్రీకాంత్, కుమారస్వామి, భూపతి నాగరాజు, సంజీవులు, కుల బంధువులు పాల్గొన్నారు.

## జంధ్యాల పౌర్ణమి ...

భిక్కనూరు ఆగస్టు 9 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని రామేశ్వర్ పల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ మందిరంలో జంధ్యాల పౌర్ణమి వేడుకల్లో ఘనంగా నిర్వహించారు.పద్మశాలి కులస్తులందరూ జంధ్యాలను మార్చుకున్నారు. జంధ్యాల పవిత్రతను పద్మశాలి సంఘం ప్రతినిధులు వివరించారు.పెద్ద ఎత్తున హెూమాలు, భజనలు చేశారు .తర్వాత మార్కండేయునికి పూజలు నిర్వహించారు.అదేవిధంగా హిందూ జాగృతి ఆధ్వర్యంలో మార్కండేయ మందిరంలో రక్షాబంధన్ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు ,హిందూ జాగృతి సభ్యులు పాల్గొనడం జరిగింది.



# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



గాంధారి,ఆగస్టు 9(ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని నారాయణగిరి కొండపై కొలువైన మార్కండేయని గుడి లో శనివారం పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పద్మశాలిలు ప్రతి రాఖీ పౌర్ణమి సందర్భంగా జంజీరాలు వేద పంతులు మంత్ర ధారణ చేసినప్పుడు ప్రతి సభ్యుడు తన మెడలో పాత జంజిరాన్ని కింద నుండి తీసివేసి పై నుండి నూతన జంజీరాన్ని వేసుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే రాఖీ పౌర్ణమి జంజిరాల పౌర్ణమి గా పద్మశాలి లు భావిస్తారు. ఈ సందర్భంగా నూతన జంజిరాలను ప్రత్యేకంగా దేవుని ముందు ఉంచి శిర నైవేద్యం సమర్పించి సంఘ ఆధ్వర్యంలో నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష ఇద్దరం కలిసి దేశానికి రక్ష అంటూ రక్షాబంధన్ కట్టుకుంటారు. శివ భక్త మార్కండేయ మందిరం వద్ద శ్రావణమాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో భక్తులు శ్రావణ సోమవారం, శనివారం భక్తులుకు మందిరం వద్ద ప్రత్యేక పూజలు అభిషేకాలు, అర్చనలు, పురోహితులు జరుప బడుతుంది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

– గాంధారి మండలంతో పాటు పరిసర అన్ని గ్రామాల్లో శనివారం రాఖీ పౌర్ణమి పండుగను ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న బంధానికి ప్రతీకగా నిలుస్తుంది. తెల్లవారుజాము నుంచే పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు, బాలికలు తమ సోదరుల మణికట్టుకు రాఖీలు కట్టి, వారి సంతోషం కోసం ప్రార్థనలు చేశారు.సోదరులు కూడా తమ సోదరీమణులకు చీరలు, బంగారు ఆభరణాలు, స్వీట్లు వంటి బహుమతులు ఇచ్చి, వారికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని మాటిచ్చారు.కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, ఐక్యతను ఈ పండుగ మరింత పెంచింది. ఈ సందర్భంగా మార్కెట్లు, స్వీట్ దుకాణాలు రద్దీగా కనిపించాయి. పలుచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు.



# గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ గిరిజన దినోత్సవం

(గాంధారి ..) గాంధారి మండల కేంద్రంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ గిరిజన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంఘం జెండాను ఆవిష్కరించారు. గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, గిరిజన హక్కులను సాధించుకోవడానికి గిరిజనులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల హక్కులను కాలరాస్తున్నాయని ప్రకాష్ నాయక్ ఆరోపించారు. అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయడంలో ఈ ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆయన అన్నారు. అదానీ, అంబానీ వంటి వారికి భూములను కట్టబెట్టే కుట్రలో భాగంగా గిరిజనులను అడవుల నుంచి వెళ్లగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, పులుల పేరుతో గిరిజనుల గ్రామాలు ఖాళీ చేయిస్తున్నారని ఆయన తెలిపారు. కామారెడ్డి చుట్టుపక్కల వేల ఎకరాల ప్రభుత్వ భూములు దొరల చేతుల్లోకి వెళ్లాయని, వాటిని తిరిగి పొందడానికి గిరిజనులంతా ఐక్యంగా పోరాడాలని ప్రకాష్ నాయక్ పిలుపునిచ్చారు. రాబోయే సంవత్సరం మొత్తం పోరాటాలకు సిద్ధం కావాలని, భూమి కోసం చేసే పోరాటంలో కూలీలు, పేదలందరూ భాగం కావాలని ఆయన కోరారు. తమ హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాలని గిరిజన సంఘం రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిచ్చిందని ప్రకాష్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిరాం నాయక్, బలరాం నాయక్, సౌమ్యా నాయక్, శంకర్ నాయక్, సంతోష్ నాయక్, వసంత్ నాయక్, కిషన్ నాయక్, గణేష్ నాయక్ తదితర గిరిజన నాయకులు పాల్గొన్నారు.

– గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా గిరిజన సంస్కృతి, ఐక్యతను చాటిచెప్పేలా అనేక కార్యక్రమాలు జరిగాయి.వేడుకల ప్రారంభంలో సాంప్రదాయ గిరిజన నృత్యాలు, పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ఉత్సవాల్లో జిల్లా బాడీ మెంబర్ నరేష్, గాంధారి మండల ఆదివాసి అధ్యక్షుడు శేఖర్, గ్రామ అధ్యక్షులు చిన్న రాములు, పెద్ద రాములు తమ సందేశాలను ఇచ్చారు. గిరిజనుల హక్కులు, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతపై నాయకులు ప్రసంగాలు చేశారు. "ఐక్యతతోనే మన హక్కులను సాధించుకోగలం," అని నరేష్ పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో గ్రామస్థులు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఖాతాల్లోకి బిల్లులు

గాంధారి ఆగష్టు 9(ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభవార్త అందింది. గుండ్ల గంగమణి, వడ్ల సుజాత అనే ఇద్దరు లబ్ధిదారుల బేస్మెంట్ బిల్లుల కింద ఒక్కొక్కరికి □1,00,000 చొప్పున వారి ఖాతాల్లో జమ అయినట్లు కాంగ్రెస్ మండల యూత్ ఉపాధ్యక్షులు ఎం. లక్ష్మణ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవ వల్లనే సొంత ఇంటి కల నెరవేరిందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. తమ కలను సాకారం చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధారి మండల యూత్ ఉపాధ్యక్షులు మేల్దే లక్ష్మణ్, గ్రామ అధ్యక్షులు కమ్మరి సంగమేష్, యూత్ అధ్యక్షులు గైని బాలు, రాములు, అంజయ్య, గౌరారం శ్రీనివాస్, ఆంజనేయులు, అహ్మద్‌తో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# నేరల్ తండా పాఠశాలకు విరాళం



గాంధారి ఆగష్టు 9(ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని నేరల్ తాండాలోని పాఠశాలకు సామాజిక కార్యకర్త, టీసీఎస్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నరేందర్ బస్సీ తనవంతు సాయంగా 5,000 విరాళం అందించారు. 'బడిని బతికించుకుందాం' ఉద్యమంలో భాగంగా ఈ విరాళం ఇచ్చారు. ఈ డబ్బును పాఠశాలలోని విద్యార్థుల కోసం డెస్క్ బెంచీలు తయారు చేయడానికి ఉపయోగిస్తారని మేఘరాజ్ తెలిపారు. పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం, గుడితో సమానమైన బడిని బాగుపరచాలనే సంకల్పంతో ఈ సహాయం అందించినట్లు నరేందర్ బస్సీ తెలిపారు.

# నేడు గాంధారి మండలానికి ఎమ్మెల్యే రాక



గాంధారి, ఆగస్టు 9 (ప్రజాజ్యోతి) ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు నేడు గాంధారి మండలానికి విచ్చేసినట్లు గాంధారి కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజా మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవులు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధారి మండలంలో గండివేట్ తండాలో మధ్యాహ్నం నిర్వహించబోయే తీజ్ పండుగలో పాల్గొనడానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు విచ్చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని గ్రామ అధ్యక్షుల నుండి మండల స్థాయి నాయకుల వరకు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# గాయత్రి ధారణ మహోత్సవం

బీబీపేట మండల్ ప్రజా జ్యోతి ఆగస్టు 9 బీబీపేట మండల కేంద్రంలో శనివారం రోజున శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం వారి ఆధ్వర్యంలో గాయత్రి ధారణ కార్యక్రమం ఘనంగా నిర్వంచారు. ప్రతి సంవత్సరం రాఖీ పౌర్ణమి రోజు కొత్త వస్త్రాలు ధరించి మందిరంకు వచ్చి ప్రత్యేక పూజలు చేసి జందెం వేసుకుంటారు. దీనికి ముఖ్య అతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, జిల్లా పద్మశాలి సంఘం డివిజన్ అధ్యక్షుడు తుమ్మ మచ్చేందర్, జిల్లా సహాయ కార్యదర్శి చందుపట్ల విఠల్, బీబీపేట్ పట్టణ అధ్యక్షులు తిమ్మ రాజేందర్ మరియు అత్యధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లో రక్షాబంధన్ వేడుకలు



సదాశివనగర్ ఆగస్టు 9 (ప్రజాజ్యోతి) రక్షాబంధన్ పండుగ స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ ప్రేమ, అనురాగాలను, సోదర భావాన్ని, ఐక్యతను, చాటుతూ సదాశివనగర్ పోలీస్ స్టేషన్ లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బంది ఎస్సై, పోలీసు అధికారులకు రాఖీలు కట్టారు. అనంతరం స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై పుష్పరాజ్ మాట్లాడుతూ.. రాఖీ పండుగ కేవలం సాంప్రదాయం మాత్రమే కాకుండా మన మధ్య పరస్పర నమకం మరియు రక్షణ భావనను మరింత బలపరిచే పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

సదాశివనగర్ ఆగస్టు 9 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. దాడిలో 9 మంది పేకాటరాయులను పట్టుకొని, వారి వద్ద నుండి 34,940 రూపాయల నగదు, 9 మొబైల్ ఫోన్లు, ఆరు ద్విచక్ర వాహనాలు, ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేకంగా పేకాట, గ్యాంబ్లింగ్ ఇతర రూపాల్లో బెట్టింగ్ కార్యక్రమాలు నిర్వహించినచో వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు



# విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి



ట్రాన్స్కో ఏడిఈ ప్రసాద్ రెడ్డి

ఎల్లారెడ్డి ఆగస్టు -9 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డి సబ్ డివిజన్ విద్యుత్ వినియోగదారులు సమస్యలు పరిష్కరించేందుకు పరిష్కార వేదికను మంగళవారం ఏర్పాటు చేస్తున్నామని ఏడీఈ ప్రసాద్ రెడ్డి, విద్యుత్ ఏఈ వెంకటస్వామిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకే పరిష్కార వేదికను ఏర్పాటు చేస్తున్నమని మంగళవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు పట్టణంలోని వికెవి ఫంక్షన్ లో ఈ వేదిక నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కరెంట్ బిల్లులకు సంబంధించిన సమస్యలలో వోల్టేజ్ సమస్యలు, మీటర్ రీడింగ్, కొత్త కనెక్షన్లకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలాల పరిధిలోని గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు కొరకు సంప్రదించాలని ఆయన తెలిపారు.



## ఎమ్మెల్యే కు రాఖీ కట్టిన మహిళలు

రామారెడ్డి ఆగస్టు 09 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి కాంసెస్సీ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కు శనివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎమ్మెల్యేకు రామారెడ్డి మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు అంజవ్వ రాఖీ కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు పాల్గొన్నారు.



# ఆర్డీఓ పార్థ సింహారెడ్డికి రాఖీలు కట్టిన విద్యార్థినులు

ఎల్లారెడ్డి, ఆగష్టు 9,(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి పట్టణంలోని స్థానిక కేజీబీవిలో శనివారం రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా స్థానిక ఆర్డీఓ పార్థ సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు, ఉపాధ్యాయులు ఆర్డీవో కు రాఖీలు కట్టి స్వీట్ తినిపించారు. ఆతర్వాత విద్యార్థినీలతో మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న సకల సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని, కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి జీవితంలో స్థిరపడే విధంగా ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి ఆర్డీఓ భోజనంచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పార్థ సింహారెడ్డి, కేజీబీవి ఉపాధ్యాయులు శ్రీదేవి, డాక్టర్ అంజనా మూర్తి, శ్వేత, స్పందన, స్వప్న, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.